మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 14 సంచిక :20 ఎడిటర్: గొడిశాల సోమయ్య బుధవారం 25-06-2025 పేజీలు :8 వెల : 3 రూ



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న

నమస్తే హైదరాబాద్

తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066


# పార్టీలో క్రమశిక్షణ దాటితే వేటు తప్పదు..

## నేతలకు సీఎం రేవంత్‌రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్



హైదరాబాద్: ఇన్‌చార్జ్ మంత్రుల పనితీరుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయా జిల్లాల్లో నామినేటెడ్ పదవులు భర్తీ చేసే బాధ్యత ఇన్‌చార్జ్ మంత్రులకు అప్పగించినా ఎందుకు చేయడం లేదని ప్రశ్నిచారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 99 శాతం సీట్లు గెలిచేలా ఇన్‌చార్జ్ మంత్రులే బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రులకు నిధులు ఇచ్చామని, వాటిని సరిగ్గా ఎందుకు ఆయా జిల్లాల్లో ఉపయోగించడం లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు. అలాగే.. మంత్రి పదవుల కోసం కొంతమంది కాంగ్రెస్ నేతలు ధర్నాలు చేయించడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సీరియస్ అయ్యారు. పార్టీలో క్రమశిక్షణ దాటితే వేటు తప్పదని హెచ్చరించారు.

పదవులు వచ్చినవారు తెలంగాణ రాష్ట్రమంతా తిరగాలని ఆదేశించారు. పదవులు అడగటం తప్పు లేదు.. కానీ నిరసన హుందాగా ఉండాలని సూచించారు. పీసీసీ కార్యవర్గంలో ఉన్న వారిని రెండుగా చేసి జాబితా సిద్ధం చేయాలని.. ముందు అందరికీ పని అప్పగించాలని ఆదేశించారు. పని చేసిన వాళ్లది ఒక జాబితా, పనిచేయని వాళ్లది మరో జాబితా సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్దేశించారు. ఇవాళ(మంగళవారం) గాంధీభవన్‌లో జరిగిన పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. పని చేయకపోతే డిమోషన్.. పని చేస్తే ప్రమోషన్ ఇస్తామని స్పష్టం చేశారు. పని చేయకపోతే పక్కన పెట్టడంలో మొహమాటం అవసరం లేదని తేల్చిచెప్పారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.గతంలో తాను టీపీసీసీ చీఫ్ అయిన తర్వాత ఫ్రంటల్ ఆర్గనైజేషన్ చైర్మన్ బాధ్యతలు తీసుకోమంటే కొందరు నేతలు తీసుకోలేదని గుర్తుచేశారు. తాము సీనియర్లం, ఆ చిన్న బాధ్యత తీసుకోమని తనకు ఆ నేతలు చెప్పారని అన్నారు. ఆ రోజు బాధ్యత తీసుకున్ననాయకులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కార్పొరేషన్ పదవులు ఇచ్చామని స్పష్టం చేశారు. పార్టీ నిర్మాణంలో భాగస్వామ్యం అయితే పదవులు వాటంతట అవే వస్తాయని ఉద్ఘాటించారు. ఇంకో నాలుగు సంవత్సరాలు తమ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని అన్నారు. త్వరలోనే మహిళా రిజర్వేషన్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. 2029 ఎన్నికలకు అందరూ సిద్ధంగా ఉండాలని కోరారు. పార్టీలో పనిచేయని వారిని పదవుల నుంచి తొలగించాలని ఆదేశించారు. తెలంగాణలో కాంగ్రెస్ రెండోసారి అధికారంలోకి రావాలంటే.. పార్టీ నేతల పనితీరుపైనే ఆధారపడి ఉందని తేల్చిచెప్పారు. పదేళ్లు అధికారం మనదేనని స్పష్టం చేశారు. పార్టీ పదవిని చిన్నచూపు చూస్తే వారికే నష్టమని హెచ్చరించారు. పార్టీ, ప్రభుత్వం జోడేదుల్లాలాగా పనిచేయాలని సూచించారు. 18 నెలల ప్రభుత్వ పాలన గోల్డెన్ పీరియడ్ అని అభివర్ణించారు. బూత్, గ్రామ, మండల స్థాయిలో పార్టీ కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు. బూత్ స్థాయిలో పార్టీ బలంగా ఉంటే ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లగలుగుతామని ఉద్ఘాటించారు. పార్టీ నిర్మాణంపైన టీపీసీసీ దృష్టి సారించాలని అన్నారు. పార్టీ నాయకులంతా ఐక్యంగా పని చేయాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి.

## మా వాళ్లను వేధిస్తున్నారు..



కోల్‌కతా: బెంగాలీ మాట్లాడే ప్రజల పట్ల కొన్ని బీజేపీ పాలిత రాష్ట్రాలు అనుసరిస్తున్న వైఖరిపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మండిపడ్డారు. బెంగాలీ భాష మాట్లాడేవాళ్లపై బంగ్లాదేశీయులంటూ ముద్ర వేసి, వేధిస్తున్నారని ఆరోపించారు. దీనిని ప్రధానమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని చెప్పారు. అసెంబ్లీ ఛాంబర్‌లో మంగళవారంనాడు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, బెంగాలీ మాట్లాడే 300 నుంచి 400 మంది వలస కార్మికులను సరైన డాక్యుమెంట్లు చూపించినప్పటికీ రాజస్థాన్‌లోని ఒక భవనంలో ఈరోజు నిర్బంధించినట్టు తనకు సమాచారం ఉందని చెప్పారు. రబీంద్రనాథ్ ఠాగూర్, స్వామి వివేకానంద వంటి ప్రముఖులు మాట్లాడిన బంగ్లా భాషలో మాట్లాడటం నేరమా? ఈ పరిణామం గురించి ప్రధాన మంత్రి మోదీకి తెలియదని అనుకుంటున్నాను. ఆయన దృష్టికి ఈ విషయాన్ని తీసుకు వెళ్తాను' అని మమతా బెనర్జీ చెప్పారు. రాజస్థాన్‌తో పాటు బీజేపీ పాలిత రాష్ట్రాలైన ఢిల్లీ, మధ్యప్రదేశ్‌లో గతంలో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకున్నాయని చెప్పారు. రాజస్థాన్‌లో చోటుచేసుకున్న తాజా ఘటనను ఆ రాష్ట్ర చీఫ్ సెక్రటరీతో తమ చీఫ్ సెక్రటరీ మాట్లాడినట్టు తెలిపారు. 1971 వరకూ ఎవరైతే వచ్చారో

2లో

## సీఎం రేవంత్‌రెడ్డి.. తెలంగాణను విధ్వంసం నుంచి వికాసం వైపు తీసుకెళ్తున్నారు:



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రాన్ని విధ్వంసం నుంచి వికాసం వైపు సీఎం రేవంత్‌రెడ్డి తీసుకెళ్తున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉద్ఘాటించారు. రేవంత్‌రెడ్డిలా వ్యవసాయంపై ఇంత సాహసోపేతమైన నిర్ణయం ఎవరూ తీసుకోలేదని అన్నారు. కొంతమంది బీఆర్ఎస్, బీజేపీ నేతలు రేవంత్‌రెడ్డిని చూసి కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారని మండిపడ్డారు. కేంద్రంలో ఉన్నవారు కూడా తమపై విమర్శలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. రూ.2లక్షల్లోపు రుణం ఉన్న రైతులకు రుణమాఫీ చేస్తామని అన్నామని.. అలాగే చేశామని గుర్తుచేశారు. తమను విమర్శించే హక్కు బీఆర్ఎస్, బీజేపీ నేతలకు లేదని చెప్పారు. బీజేపీ కూడా కేంద్రంలో రూ. 4లక్షలు రుణమాఫీ చేయాలని సవాల్ విసిరారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఐదు నెలల వరకు కూడా రైతుబంధు వేయలేదని.. కానీ ఇప్పుడు తమ ప్రభుత్వానికి ఎన్ని ఇబ్బందులు ఉన్నా తొమ్మిది రోజుల్లోనే

2లో

## రాజకీయాలకతీతంగా బోనాలు చేసుకుందాం..




హైదరాబాద్, జూన్ 24: నగరంలో ఎంతో వైభవంగా జరిగే సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర ఉత్సవాలపై ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈరోజు (మంగళవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. అమ్మవారి బోనాల ఉత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. చారిత్రాత్మకమైన ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు రాజకీయాలకు అతీతంగా చేసుకుందామని పిలుపునిచ్చారు. ప్రభుత్వం పక్షాన ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా స్థానికుల సహకారం లేకపోతే విజయవంతం కాదన్నారు. గత సంవత్సరం ఏమైనా పొరపాటు జరిగితే సమీక్షించుకుని మరిన్ని ఏర్పాట్లు చేయడానికి ఈ సమీక్ష ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేవాలయ ఏర్పాట్ల కోసం భాగస్వామ్యం అవుతున్న అందరికీ అభినందనలు తెలియజేశారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆలయం లోపల కేబుల్ వైర్‌లు కొత్తవి వేసి ఇబ్బందులు, ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలన్నారు. భారీ కెడింగ్ జాలి ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఆతిథ్యం ఇవ్వడంలో హైదరాబాద్ నగర ప్రజలు ఎవరికీ తీసి పోరన్నారు. దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు స్థానిక హైదరాబాద్ ప్రజలు వారి ఆతిథ్యం ఇవ్వాలన్నారు. ఒక్కో వారం ఒక్కో ఏరియాలో పండుగ జరుగుతుంది కాబట్టి ఆయా ప్రాంతాల్లో వాటర్ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని.. అవసరమైతే రెండు సార్లు నీటిని ఇవ్వాలని ఆదేశించారు. హైదరాబాద్ మొత్తం ఒకేసారి పండుగ జరిగితే కొంత ఇబ్బంది ఉంటుందని.. కానీ ఒక్కో వారం ఒక్కో ఆలయంలో ఉంటుందని, భద్రత విషయంలో పోలీసులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరాలి



హైదరాబాద్: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయమే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు ఇప్పటి నుంచే కృషి చేయాలని ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ పిలుపునిచ్చారు. బీజేపీ పార్టీ వ్యవస్థాపకుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ కార్యక్రమం బీజేపీ డివిజన్ అధ్యక్షుడు గడ్డం సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లిలో ఆయన చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన.. మొక్కలు నాటారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డా.కె.లక్ష్మణ్‌తోపాటు రాంనగర్ కార్పొరేటర్ కె.రవిచారి, మహంకాళి జిల్లా బీజేపీ అధ్యక్షుడు భరత్‌గౌడ్‌లు హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ స్ఫూర్తితో కార్యకర్తలు పనిచేయాలన్నారు.

## మూడు రోజుల పాటు నగరంలో వర్షాలు




హైదరాబాద్ సిటీ: నగరంలో వాతావరణం చల్లబడింది. సోమవారం పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురిసింది. మరో మూడు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉంటుందని బేగంపేట వాతావరణశాఖ అధికారులు తెలిపారు. కాగా, సోమవారం రాజేంద్రనగర్, మల్కాజిగిరి, ముషీరాబాద్, ఉప్పల్, షేక్‌పేట, అల్వాల్, మారేడ్‌పల్లి, శేరిలింగంపల్లి బాలానగర్ ప్రాంతాల్లో తేలికపాటు జల్లులు కురిశాయి. ఇదిలాఉండగా మంగళ, గురువారం రెండు రోజుల పాటు హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి రంగారెడ్డి జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికలు జారీచేసింది. 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ఉపరితల గాలులు ఉత్తర దిశగా గంటకు 6-10 కిలోమీరట్ల వేగంతో వీస్తాయని అధికారులు తెలిపారు.

# మా వాళ్లను వేధిస్తున్నారు..

వారంతా భారతీయ పౌరులేనని ఆమె చెప్పారు. వివిధ రాష్ట్రాల నుంచి బెంగాల్‌లో పనిచేస్తున్న వలస కార్మికుల సంఖ్య 1.5 కోట్ల వరకూ ఉంటుందని ఒక ప్రశ్నకు సమాధానంగా ఆమె చెప్పారు.బెంగాలీ మాట్లాడే వలస కార్మికులను వేధిస్తున్న విషయం హోం మంత్రి అమిత్‌షాకు తెలియదా అని మమతా బెనర్జీ ప్రశ్నించారు. ప్రస్తుతం 22 లక్షల మంది బెంగాల్ వలస కార్మికులు వివిధ రాష్ట్రాల్లో పనిచేస్తున్నారని చెప్పారు. బెంగాల్ ప్రజలు వెనక్కి వచ్చి ఇక్కడే పనులు చేసుకోవాలని తాను తరచు కోరుతూనే ఉన్నానని తెలిపారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మైనారిటీలు, దళితులపై దాడులు జరుగుతుండటం విచారకరమని, బెంగాల్‌లో ఏదైనా ఊహించని ఘటన జరిగితే పది కమిషన్లను పంపుతారని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులు, మహిళలు, మైనారిటీలపై దాడులు జరిగితే మాత్రం మిన్నకుండిపోతారని ఆక్షేపణ తెలిపారు.

## సీఎం రేవంత్‌రెడ్డి.. తెలంగాణను విధ్వంసం నుంచి వికాసం వైపు తీసుకెళ్తున్నారు:

రూ. 9వేల కోట్ల రైతు భరోసా ఇచ్చామని ఉద్ఘాటించారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. 9 రోజుల్లోనే రూ. 9వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేస్తామంటే కొందరు నేతలు నమ్మలేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. పాత పథకాలు కొనసాగిస్తూనే కొత్త పథకాలు తెస్తున్నామని వెల్లడించారు. ఏడాది కాలంలోనే రేవంత్ ప్రభుత్వం రైతుల కోసం లక్ష కోట్లు ఖర్చు చేసిందని అన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా రైతులను మరువబోమని చెప్పారు. తమ ప్రభుత్వం ఇంకా చాలా పథకాలు తీసుకురాబోతుందని ఉద్ఘాటించారు. సంక్షేమ పథకాలు అమలు చేసిన తర్వాతనే తమకు ఓటు వేయమని అడుగుతామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## రైతు నేస్తం" రైతు భరోసా విజయోత్సవ సభలో పాల్గొన్న, మాజీ పి.ఎ.సి.ఎస్ వైస్ చైర్మన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి



**కాజిపేట్ జూన్ 24 నమస్తే హైదరాబాద్** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాల్లో "రైతు నేస్తం" రైతు భరోసా ప్రతిష్టాత్మకంగా ప్రతి ఒక్క రైతు ఖాతాలో డబ్బు జమ చేసిన సందర్భంగా విజయోత్సవ సభలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సందేశాన్ని కాజీపేట మండలం కడిపికొండ గ్రామ రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షిస్తున్న మాజీ పి.ఎ.సి.ఎస్ వైస్ చైర్మన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి మరియు రైతులు నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బట్టుపల్లి, కొత్తపల్లి,కడిపికొండ,రాంపేట కుమ్మరిగూడెం,తరాలపల్లి గ్రామ పార్టీ నాయకులు, రైతులు, ప్రజలు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి ఆలయ ధర్మకర్తకు సన్మానం



**కాజీపేట జూన్ 24 (నమస్తేహైదరాబాద్)** ఓరుగల్లు ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి అమ్మవారి దేవాలయ దేవాలయం కు నూతనంగా నియమితులైన ధర్మకర్త పాలడుగుల ఆంజనేయులు ను మంగళవారం సోమిడి గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ తల్లి అలయ ప్రాంగణంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సోమిడి గీతా పారిశ్రామిక సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు బొలికొండ యాదగిరి గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, కమిటీ సభ్యులు బాబురావు గౌడ్, శేఖర్, రాంకీ, సుధాకర్, కరుణాకర్, రాజేందర్, రాజు, లలిత గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సి ఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు



**కాజిపేట్ జూన్ 24 నమస్తే హైదరాబాద్**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులు ప్రకటించడం జరిగింది 9 రోజులలో తొమ్మిది వేల కోట్లు రైతులకు అందించడం జరిగింది ఎన్నికలకు ఒక ఒక కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా నిధులు ఇవ్వడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్క రైతు ఆనందభాష్పాలతో సంబరాలు జరుపుకుంటున్నారు కాజీపేట చౌరస్తా లో 62 63 47 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో 62 63 47 డివిజన్లో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్ విజయ శ్రీ సయ్యద్ రజాలి డివిజన్ అధ్యక్షులు అస్గర్ హుస్సేన్ పసునూరి మనోహర్ తబ్బు మైసారపు సిరిల్ లారెన్స్ సిల్వర్ మల్లికార్జున్ పోగుల శీను పోగుల రాకేష్ చోటు సజ్జు మాచర్ల దయాకర్ గబ్బడి ఎల్లేష్ దొంగల కుమార్ బొందేలు కరుణాకర్ నర్సింగ్ రావు అహ్మద్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



# వానలు రావాలని దుర్గమ్మ, ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు చేసిన మొండి చింత తండ గ్రామస్తులు

**దేవరుప్పుల) నమస్తే హైదరాబాద్ )** దేవరుప్పుల మండలంలోని మొండి చింత తండా గ్రామంలోని రైతులు ఆవేదన చెందుతున్నారు. యువత వర్షాలు రావాలన్న ఆశతో చిన్న పెద్ద తేడా లేకుండా మహిళలు భారీ ఎత్తున వానలు పడాలని ఎల్లమ్మకు దుర్గమ్మకు కొబ్బరికాయలు కొట్టి దేవతలకు ప్రతి ఒక్కరూ బిందెలతో నీళ్లు పోస్తూ వరుణుడు కరుణించాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ. ఇప్పటికే పలుచోట్ల ఆరుతడి పంటలు సాగు చేశారు. అయితే సరిగా వర్షాలు లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయి. అయితే కాకుండా నార్లు పోయాలంటే రైతులు ఆలోచిస్తున్నారు దేవుడు కరుణించి వర్షాలు కురియాలని రైతుల కోరుతున్నారు. ఓ వాన దేవుడా రైతులకు వానలు కురిపించి రైతులను ఆదుకోవా అంటూ మొండి చింత తండా గ్రామస్తులు నీళ్ల బిందెలతో నడుచుకుంటూ వెళ్తూ నమస్తే హైదరాబాద్ రిపోర్టర్ సోమేశ్ కు కనిపించారు.



## బొందుగుల కొండయ్య మృతదేహానికి నివాళులర్పించిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు.దేవరుప్పుల మండలం కడవెండి గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొందుగుల కొండయ్య మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మాజీ మండలఅధ్యక్షుడు బస్వ మల్లేశం. గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటిపల్లి మహేష్. మృతి చెందిన బొందుగుల కొండయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోని, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు, పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ చేసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** విద్యార్థులకు మానసిక వికాసంతో పాటు శారీరక వికాసం కూడా చాలా అవసరమని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తన సొంత ఖర్చులతో రూ. 1 లక్ష విలువగల క్రీడా సామాగ్రిని విద్యార్థులకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ విద్యార్థులకు మానసిక వికాసంతోపాటు శారీరక వికాసం కూడా చాలా అవసరమని, విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలనే ఉద్దేశంతో విద్యార్థులకు క్రీడా సామాగ్రి ని పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఒకప్పుడు తాను కూడా ఇదే పాఠశాలలో చదువుకుని ఉన్నతమైన స్థాయికి ఎదిగానని, ప్రతి విద్యార్థి క్రమశిక్షణ గా చదువుకుని ఉన్నతమైన స్థానాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటయ్య, ఇంచార్జి హెచ్ఎం బల్వంత్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, వెంకటేష్, ఉపాధ్యాయులు పీడి కేశవ రెడ్డి, లక్ష్మి, ఉ



దయ్ కుమారి, దుర్గ భవాని, సూర్యప్రభ, వీరేశం, ధనలక్ష్మి, పద్మావతి, కరుణ, సిద్ధి రామేశ్వర్, నర్సింహులు, పద్మజ, పద్మ కుమార్, విజయ తదితరులు పాల్గొన్నారు.

# ఘనపూర్ ఎక్స్ రోడ్లో పోలీస్ వెహికల్ చెకింగ్



**ఘట్కేసర్ జూన్ 24 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఘనపూర్ ఎక్స్ రోడ్ వద్ద రౌటీన్ వెహికల్ చెకింగ్ ఎస్హెచ్ఓ పరశురాం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. పరశు రాం మాట్లాడుతూ ఫోర్ వీలర్ వెహికల్ అద్దాలకి కి నల్ల కవర్ (బ్లాక్ కవర్) వేయడం చట్ట విరుద్ధమని, నల్ల కవర్ వేసుకొని దొరికితే జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. టు వీలర్ మరియు ఫోర్ వీలర్ యజమానులు తమ వెంట అన్నివేళలా బండి యొక్క పేపర్లు ఫోన్లో గాని పేపర్ రూపంలో గాని తమ వద్ద అన్ని వేలల ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సాయికుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మైసమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలం నీర్మల గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు వారి సతీమణి కొడకండ్ల మండలం ఏఎంసి చైర్మన్ నల్ల అండాలు వారి తల్లి మైసమ్మ హైదరాబాదులోని రాంనగర్ తన ఇంటి వద్ద మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఏఎంసి చైర్మన్ నల్ల అండాలను పరామర్శించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## నాలా విస్తరణ పనులను పరిశీలించిన : ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**నమస్తే హైదరాబాద్,**శేరిలింగంపల్లి వరద ముంపు సమస్య నుండి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.మంగళవారం శేరిలింగంపల్లి డివిజన్ లోగల తారనగర్ సాయి బాబా దేవాలయం వద్ద రూ.28 కోట్ల 45 లక్షల రూపాయలతో నల్లగండ్ల చెరువు నుండి బీహెచ్ఈఎల్ చౌరస్తా గ్యాస్ గోడౌన్ నాల వరకు నాల విస్తరణ పనులలో భాగంగా నిర్మిస్తున్న %=జజ% బాక్స్ డ్రైన్ నిర్మాణం పనులను, ఆర్ సి సి బెడ్, సైడ్ వాల్స్ నిర్మాణం నాల విస్తరణ నిర్మాణం పనులను ఎస్ ఎన్ డి పి విభాగం అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ రాగం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాలా విస్తరణ పనులకు స్థానిక వాసులు సహకరించాలని, ఒకప్పుడు వరదలు వస్తే కంటిమీద కునుకు లేకుండా ప్రజలు తీవ్ర ఆందోళనతో ఇబ్బందులకు గురయ్యేవారని కానీ నేడు సమస్య లేకుండా మళ్లీ పునరావృతం కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగిందని ముంపు ప్రాంతాలకు ఉపశమనం లభించిందని ప్రజా అవసరాల దృశ్య ప్రథమ ప్రాధాన్యత విస్తరణ పనులు చేపట్టాలని నాలాల విస్తరణ పనులలో వేగం పెంచాలని యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, తదితర అసోసియేషన్ మెంబర్స్, స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులతో ఎమ్మెల్యే గాంధీ సమీక్ష సమావేశం

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే గాంధీ మంగళవారం మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శేరిలింగంపల్లి సర్కిల్ డీసీ ప్రశాంతి ,చందానగర్ సర్కిల్ డీసీ మోహన్ రెడ్డి, కూకట్పల్లి సర్కిల్ డీసీ గంగాధర్ , కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులు అందరూ డివిజన్ లలో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. ముఖ్యంగా వర్షాకాలం కనుక డ్రైనేజీ, మంచినీరు, రోడ్లు, సానిటైజేషన్ సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా



ఏమైనా పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే గాంధీ సూచించారు.అదేవిధంగా చెరువుల సుందరీకరణ, పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, పారిశుద్ధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు.

# వరుణ దేవుని కటాక్షం కోసం మహిళలు బొడ్రాయి వద్ద బతుకమ్మ ఆట పాట



**నమస్తే హైదరాబాద్ :** మండల కేంద్రంలోని బొడ్రాయి నాభి శిలకు ప్రత్యేక పూజలు చేసిన మహిళలుకార్తెలు దాటుతున్నా కాలం లేక ఆందోళన చెందుతున్న అన్నదాతలు ఇటీవల కురిసిన చదురుముదురు వానలకు విత్తనాలు వేసి వాన ఎప్పుడు పడుతుందన్న ఆందోళనతో మొగులు కోసం ఎదురు చూపులు చూస్తున్న రైతులను కాపాడాలని వర్షం పడాలని కోరుతూ స్థానిక మహిళల తో కలిసి స్థానిక తాజా మాజీ ఎంపీటీసీ యాస కవితా ఇంద్రా రెడ్డి ఆత్మకూరు ఎం పట్టణ కేంద్రం బొడ్రాయి నాభి శిలకు ప్రత్యేక పూజలు నిర్వహించి వానలు పడాలని చుట్ట కాముడి బతుకమ్మ ఆట పాటలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ వార్డు సభ్యులు యాస విజయ, మండల మహిళా సంఘం అధ్యక్షురాలు రచ్చ పల్లవి, బి ఆర్ ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ, గందె శ్రీలత, గడ్డం శారదా, మంజూల, యాస మానస, బండారు బాలమని, లోడి జ్యోతి, యాస అలివేల, పాశం అంజమ్మ, యాస లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ నేతల సేవా కార్యక్రమాలు



**శేరిలింగంపల్లి, జూన్ 24 (నమస్తే హైదరాబాద్ ) :** శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ వాలీదాస్ జగదీశ్వర్ గౌడ్ జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. హఫీజ్పేట్ డివిజన్ ఇంచార్జ్ కనకమామిడి నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం హఫీజ్పేట్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరీ పంపిణీ చేశారు. మదీనాగూడలోని వివేకానంద వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనం, పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలింగ్ యాదగిరి గౌడ్, నల్లా సంజీవ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ప్రజలకు సేవ చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని నేతలు తెలిపారు.

# ఘట్కేసర్ మండల్ రైతుల ఖాతాలో రైతుబంధు - కోరుబోతు నాగరాజు

**ఘట్కేసర్ జూన్ 24 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల పరిధిలోని రైతులందరికీ రైతు భరోసా వారి ఖాతాల్లో వేయడం జరిగిందని ఘట్కేసర్ మున్సిపల్ ఉపాధ్యక్షుడు కోరుబోతు నాగరాజు అన్నారు. వర్షాకాలంలో రైతులకు అండదండలుగా ఉండాలని రైతు భరోసా వేసిన సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అన్నివేళలా ప్రజల కోసమే పని చేస్తుందని ఈ సందర్భంగా నాగరాజు గుర్తు చేశారు.



# ఎస్ఎల్ వి ప్రో బ్యాడ్మింటన్ అకాడమీ ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు



**నమస్తే హైదరాబాద్ (కూకట్ పల్లి):**
హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని సమత నగర్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఎల్వి ప్రో బ్యాడ్మింటన్ అకాడమీ ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఐటీ %ద% పరిశ్రమల, వాణిజ్యం, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ,ఎమ్మెల్సీ శ్దేశపతి శ్రీనివాస్ , సీనియర్ నాయకులు శ్బండి రమేష్ , కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ప్రారంభించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ ఎస్ ఎల్ వి ప్రో బ్యాడ్మింటన్ అకాడమీ ని అన్ని హంగులతో సకల సౌజర్యాలతో ఏర్పాటు చేయడం జరిగినది అని, ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యతా ఇస్తుందని, క్రీడాకారులకు తగిన సదుపాయాలు ఉన్నాయని, అన్ని క్రీడలకు, క్రీడాకారులకు ప్రభుత్వం ఎప్పుడూ ప్రోత్సహిస్తుందని పి ఎ సి చైర్మన్ గాంధీ అన్నారు. క్రీడాకారులలో దాగిన సృజనాత్మకత ను బయటకి వెలుగు దీయడానికి క్రీడలు ఎంతగానో తొడపడుతుంది అని , పిల్లలకు చదువు తో పాటు క్రీడలు ఎంతగానో ముఖ్యం అని ,క్రీడల తో శారీరక శ్రమ తో పాటు మానసిక ఉల్లాసం కలుగును అని , పిల్లలు చదువుల తో పాటు క్రీడలకు సమ ప్రాధాన్యం ఇవ్వాలని అప్పుడే మంచి భావి పౌరులుగా దేశానికి సేవలు అందిస్తారు అని,తల్లిదండ్రులకు ,దేశానికి మంచి సేవలు అందించాలని ,విద్య మరియు క్రీడల అభివృద్ధికి గాను ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుంది అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**ఘట్కేసర్ జూన్ 24(నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో బుధవారం (25.06.25) ఘట్కేసర్ ఏ ఈ యశ్వంత్ తెలిపిన ప్రకారం ఉదయం10.00 నుండి 13.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, ఎన్ ఎఫ్ సి నగర్, మధ్యాహ్నం 14.00 నుండి 17.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, బుగ్గనగర్, అంబేద్కర్ నగర్. పోచారం మున్సిపల్ పరిధిలో బుధవారం (25.06.25) పోచారం ఏఈ ప్రదీప్ తెలిపిన ప్రకారం ఉదయం10.00 నుండి 1300 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, సింగపూర్ టౌన్షిప్ బ్లాక్ %ూ% 1 నుండి %ూ 23,ూ% 36 నుండి %ూ 50, జ% ఫోర్ నుండి %జ%10, పల్లవి మోడల్ స్కూల్, %ణ%1 ఫేస్ 2,. మధ్యాహ్నం 1430 నుండి 1730 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, అన్నోజిగూడ, ఎస్ ఎల్ ఎన్ ఎస్ కాలనీ, ఎల్ ఐ జి, జైపూర్ కాలనీ, సత్య నగర్ కాలనీ, సాయి నగర్ కాలనీ, ఏందిరా నగర్ ఓల్డ్ విలేజ్. విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

## జనగాం ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్ )** :జనగాం ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి ఇటీవల ప్రమాదవశాత్తుగా కిందపడి గాయపడిన ఎమ్మెల్యే డాక్టర్ పల్ల రాజేశ్వర్ రెడ్డి హాస్పిటల్ లో చికిత్స పొంది హైదరాబాదులోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా మంగళవారం విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మరియు జనగామ జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లసుందర్ రామ్ రెడ్డి పల్ల రాజేశ్వర్ రెడ్డి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించి త్వరగా కోలుకొని ప్రజా జీవితంలో ఉండాలని ఆకాంక్షించారు.

## ఈనాడు స్టాఫర్ దత్తురెడ్డి కుటుంబాన్ని యాజమాన్యం,ప్రభుత్వం ఆదుకోవాలి.

### టీజేయు జిల్లా అధ్యక్షుడు షానూర్ డిమాండ్



**నమస్తే హైదరాబాద్ :** ఈనాడు స్టాఫర్ దత్తు రెడ్డి గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధాకరమని, ఈ సందర్భంగా వారికి ప్రత్యేక నివాళులు తెలుపుతూ వారి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేసిన తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్. షానూర్ బాబా.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనాడు స్టాఫర్ దత్తు రెడ్డి గతం లో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్టాపర్ గా మరియు ఇటీవల కాలంలో వరంగల్లో విధులు నిర్వహిస్తున్నారని, సోమవారం రోజున గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమని అన్నారు.అనేక మంది రిపోర్టర్లు విధి నిర్వహణలో, అనారోగ్యానికి గురై, యాజమాన్యాల ఒత్తిడికి, ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోవడంతో, చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

జర్నలిస్టు యొక్క బతుకులు భరోసా లేకుండా పోయిందని, ప్రభుత్వం కల్పించిన హెల్త్ కార్డులు ఎక్కడ పని చేయకపోవడం ప్రభుత్వం నుంచి కానీ యాజమాన్యం నుంచి కానీ ఎలాంటి గౌరవేతనం కానీ లేకపోవడంతో సమస్యలతో కొట్టుమిట్టాడుతూ జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే స్టాఫర్ దత్తు రెడ్డి కుటుంబానికి ఈనాడు యాజమాన్యం,ప్రభుత్వం కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, రాష్ట్ర నాయకులు సుక్క అశోక్, జిల్లా ప్రచార కార్యదర్శి బైరపాక సీరిల్, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రషీద్, జిల్లా కార్యవర్గ సభ్యులు జి. శ్రీనివాస్, మండల అధ్యక్షులు గడ్డం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బాపూజీ నగర్ ప్లాట్లకు నాకు సంబంధం లేదు..

**నాపై చేసే ఆరోపణలు అవాస్తవం**

**న్యాయబద్ధంగా పోరాడుతా**

**ప్రజాసేవకు నా జీవితం అంకితం..**

**2వ,డివిజన్ మాజీ కార్పొరేటర్ సుభాష్ నాయక్**




**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ బాపూజీ నగర్ లోని ప్రభుత్వ పట్టాలు అమ్ముకున్నారని,పలు రకాలుగా ఆరోపిస్తూ కాంగ్రెస్ నాయకురాలు శ్రీలత బద్రు నాయక్ తనపై చేసిన వ్యాఖ్యలను మాజీ కార్పొరేటర్ కే.సుభాష్ నాయక్ తీవ్రంగా ఖండించారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో 2023వ సంవత్సరంలో బాపూజీ నగర్లో పేద,నిరుపేద ప్రజలకు ఆనాటి కార్మిక మంత్రి,నేటి మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,చేతుల మీదుగా 93 మంది లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేయడం జరిగింది లబ్ధిదారుల తమ అవసరాల నిమిత్తం కొందరు అమ్మడం మరికొందరు కొనుక్కోవడం జరిగింది. అనంతరం వారి వారి మనస్పర్థలు దృష్ట్యా వచ్చిన గొడవల కారణంగా ఆ పట్టాల సమస్య కోర్టుకు చేరింది.ఒక ప్రజాప్రతినిధిగా వారికి సలహాలు ఇవ్వడం.. సమస్య పరిష్కారానికి కృషి చేయడానికి మాత్రమే ప్రయత్నించానని,నాకు ఆ ప్లాట్లకు ఎలాంటి సంబంధం లేదని కే సుభాష్ నాయక్ అన్నారు. గౌరవ మాజీ మేయర్ అమర్ సింగ్ గారి మీద, మరియు కాంగ్రెస్ పెద్దల మీద చేసినటువంటి ఆరోపణలు నిరాధారమైనది కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తల పైన ఎలాంటి చర్యలు,తీసుకున్న పూర్తిగా అధిష్టానం మేరకే జరుగుతాయని సదరు నాయకురాలు గమనించాలి అంతేతప్ప ఇతరులపై బురద జల్లి లబ్ది పొందాలనుకోవడం మంచిది కాదని అన్నారు.ఒక మధ్య తరగతి కుటుంబానికి చెందిన బంజారా బిడ్డగా ప్రజలకు సేవ చేస్తు మేడిపల్లి ప్రజల ఆశీర్వాదంతో..అభిమానంతో అంచలంచలుగా ఎదుగుతున్నానని, తన ఎదుగుదలని ఓర్వక కొందరు కుట్రలు చేస్తున్నారని,వారి కుట్రలను న్యాయబద్ధంగా ఎదుర్కొంటానని భవిష్యత్తులో మళ్లీ అసత్య ప్రచారాలు,నిందారోపణలు చేస్తే సహించేది లేదని సుభాష్ నాయక్ హెచ్చరించారు.

# చెంగిచెర్ల లో జులై 27న బోనాల పండుగ

**ప్రశాంతవాతావరణంలో బోనాల ఉత్సవాలు జరుపుకోవాలి**

**కొత్త చెందర్ గౌడ్, కొత్త రవి గౌడ్.**



**మేడ్చల్ జిల్లా, మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** తెలంగాణలో అమ్మవారిని పూజించే ఉత్సవం బోనాల పండుగ మన సంస్కృతీ సంప్రదాయాలు కలబోసిన గ్రామదేవతల పండుగిది.రాష్ట్ర పండుగ బోనాల జాతరకు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లోని చెంగిచెర్ల ముస్తాబవుతోంది. జులై 27న ఆదివారం బోనాల వేడుకలు జరుపుకొనుటకు గ్రామ పెద్దలు,మాజీ కార్పొరేటర్ కొత్త చెందర్ గౌడ్, బోడుప్పల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ భర్త, చెంగిచెర్ల గ్రామ పంచాయతీ మాజీ ఉపసర్పంచ్, బోడుప్పల్ కార్పొరేషన్ సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్త రవి గౌడ్,మాజీ క–ఆఫక్షన్ సభ్యులు రంగ బ్రాహ్మణ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త ప్రభాకర్ గౌడ్ మరియు కుర్రి శివశంకర్, కొత్త శ్రీశైలం గౌడ్, కొత్త గోపాల్ గౌడ్,కొత్త విక్రమ్ గౌడ్, కుర్రి మహేష్, వివిధ కుల సంఘాల పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, కాలనీల ప్రెసిడెంట్లు సెక్రటరీలు తదితరులు ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. అనంతరం కొత్త చెందర్ గౌడ్, కొత్త రవి గౌడ్ లు మాట్లాడుతూ ఎంతో పవిత్రంగా భావించే మన బోనాల పండుగను చెంగిచెర్ల గ్రామ ప్రజలందరూ కలిసికట్టుగా సుఖసంతోషాలతో జరుపుకోవాలని కోరడమైనది.

## దురాజ్పల్లి గుట్టపై జూన్ 26న జరిగే జిఎంపిఎస్ జిల్లా మహా సభలను జయప్రదం చేయండి జి ల్లా అధ్యక్షులు కడెం లింగయ్య


**నమస్తే హైదరాబాద్ :** తిరుమలగిరి:జూన్26వ తేదీన జిఎంపిఎస్ సూర్యాపేటజిల్లా మూడవమహాసభలుసూర్యాపేటజిల్లా కేంద్ర%శీ%లోని దురాజ్పల్లిగుట్టపై జరి గే మహాసభకు గొర్రెల పెంపకం దా రులందరూ అధికసంఖ్యలోహాజరై జయప్రదం చేయాలని గొర్రెలుమేక లపెంపకందారులసంఘంసూర్యాపేటజిల్లాఅధ్యక్షులుకడెంలింగయ్య పిలుపునిచ్చారు. మంగళవారం రోజు తిరుమలగిరి మండలకేంద్రం లోని తెలంగాణ చౌరస్తాలోజిఎంపి ఎస్ మూడవమ హాసభలనుజయ ప్రదం చేయాలని కరపత్రాలు ఆవి ష్కరణ చేయడం జరిగింది.ఈ కా ర్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజ రైన జిఎంపిఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెంలింగయ్య మాట్లా డుతూజిఎంపిఎస్ జిల్లామహాసభలు 26వ తారీకున సూర్యాపేట జి ల్లాకేంద్రందురాజ్పల్లిగుట్టపైజరుగు తున్నా మహాసభకుగొర్రెలపెంపకం దారులు, గొల్లకురుమలు, యువకు లు అధికసంఖ్యలోపాల్గొనిజయప్ర దంచేయాలని జిఎంపిఎస్ సూర్యా పేట జిల్లా అధ్యక్షులు కడెం లింగ య్య పిలుపునిచ్చారు. గత ప్రభు త్వం యాదవులకు రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తామని డీడీలు కట్టించుకుని రెండున్నర సంవత్స రాలు కావస్తున్నా వారికి రెండో వి డత గొర్రెలను ఇవ్వకపోవడం శోచ నీయమని ఆయన అన్నారు. అనే క మంది యాదవులు ప్రభుత్వం గొర్రెలు ఇస్తామంటే పాలిచ్చేబర్రెను అమ్మి,ఒంటిమీదపూస్తేలమ్మి,ఐదు రూపాయలమిత్తికి తీసుకొచ్చిడీడీ లు కట్టినా గొర్రెల పంపిణీ



జరగకనే గొల్లకురుమలు ఆర్థికంగా నష్టపో యారని కడెం లింగయ్య ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటుతున్న ఇప్పటివరకుఎన్నికలముందుగొల్ల కురుమలకు ఇచ్చిన హామీ ప్రస్తావ నే లేకపోవడం గొల్ల కురుమలను ఆందోళనకు గురి చేస్తుందని లింగ య్య ఆందోళన వ్యక్తం చేశారు.తక్ష ణమే గొల్లకురుమల సమస్యలను పరిష్కరించాలనిలేనిపక్షంలోరాను న్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గతప్ర భుత్వానికి పట్టిన గతి పట్టక తప్ప దని లింగయ్య ప్రభుత్వాన్ని హెచ్చ రించారు.అనేకమంది విద్యార్థులు చదువుకునినిరుద్యోగులుగాఉన్న టువంటిపరిస్థితిచదువుకున్నయా దవ విద్యార్థులందరికీ వెటర్నరీ పో స్టులు ఇవ్వాలి,అదేవిధంగా దళిత బందు లెక్క యాదవ బంధు ప్రవేశ పెట్టాలి,యాభైసంవత్సరాలునిండి న గొర్రెల కాపరులకు నెలకు ఐదు వేల రూపాయల పింఛన్ ఇవ్వాలి, అదేవిధంగా దేవాలయ ప్రభుత్వ భూములు జీవాలను మేపుకోవ డానికి సొసైటీలకు ఉపయోగపడా లి,యాదవుల సమస్యలను తక్షణ మే పరిష్కరించాలని కడెం లింగ య్య డిమాండ్ చేశారు.ఈ కార్య క్రమంలో జిఎంపిఎస్ నేతలు బెతు సాంబయ్య, బేతు సోమయ్య, గం గయ్య, వేల్పుల కొండయ్య, చిరు బోయిన మల్లయ్య, వీరస్వామి,ప ల్లె గంగయ్య ,వేల్పులకిరణ్,వీరసో ములు,స్వామి తదితరులు పాల్గొ న్నారు.

# రఘుకుల తిలక రారా" పాట పాడిన గాయకుడు పసుపులేటి కొండల స్వామి ని ఘనంగా సన్మానించిన కోన రఘుపతి





వైఎస్ఆర్సిపి పీఏసీ సభ్యులు బాపట్ల జిల్లా సాధకుడు మన నాయకుడు కోన రఘుపతి. ఆయన నివాసంలో తెలుగుప్రజలకు ఎంతో ఆనందాన్నిచ్చిన రఘుకుల తిలకా రారా" అనే పాటను పాడిన గాయకుడు పసుపులేటి కొండల స్వామి ని అభినందించి ఆయనను ఘనంగా సన్మానించారు. పసుపులేటి కొండల స్వామి మన బాపట్లలోని కర్లపాలెం స్థానికుడైనందుకు ఎంతో గర్వకారణమని ఆయనకు నా సహాయసహకారం ఎల్లప్పుడూ ఉంటాయని కోన రఘుపతి తెలియజేశారని బాపట్ల జిల్లా వైఎస్ఆర్సిపి దివ్యాంగుల భాగం అధ్యక్షులు మరియు సంచారజాతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లా రామయ్య విలేకరులకు తెలియపరుస్తూ మాట్లాడుతూ మా మామయ్య పసుపులేటి కొండల స్వామి చిన్నప్పటి నుంచి ఇప్పటివరకు 55 మధురమైన పాటలు పాడారని ఇలాంటి మంచి పాటలు ఎన్నో పాడటానికి మన సినీదర్శకులు మరియు మన రాష్ట్రంలో ఉన్న ప్రజలందరూ కూడా సదవకాశం కల్పించాలని ఈ సందర్భంగా చల్లా రామయ్య కోరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా వైసిపి పార్టీ ఉపాధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, జి

నమస్తే హైదరాబాద్ : ఈరోజు బాపట్లలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్ %డ%

# ప్రభుత్వ వైద్యశాలలో ప్రసవాల సంఖ్య పెంచాలి డాక్టర్ ప్రసూన





నమస్తే హైదరాబాద్ : : పెదకూరపాడు గ్రామంలోని ప్రభుత్వ వైద్యశాలలో ప్రసవాల సంఖ్య పెంచాలని జిల్లా వైద్య అధికారి డాక్టర్ ప్రసూన సోమవారం అన్నారు నార్మల్ డెలివరీ కి ప్రాధాన్యత ఇవ్వాలి అని ఆవె సూచించారు. పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆమె ఆకస్మిక తనిఖీ నిర్వహించారు . ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు.

అనంతరం ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని, సిజేరియన్లు పూర్తిగా తగ్గించాలన్నారు. కొత్తగా విధుల్లోకి చేరిన గైనకాలజిస్ట్ స్పెషలిస్ట్ డాక్టర్ కే. సుజాత సేవలను ప్రజలకు ఉపయోగపడేటట్టు ప్రజలకు ఆశ వర్కర్లు అవగాహన కల్పించారు అని తెలిపారు హాస్పటల్ వైద్య అధికారి విద్యా మాట్లాడుతూ డాక్టర్లు సిబ్బంది ఎల్లవేళలా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రయాణికుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్న గుంటూరురోడ్డు



నమస్తే హైదరాబాద్ : : పెదకూరపాడు గ్రామం నుండి గుంటూరు కి వెళ్లే రోడ్డు ప్రయాణికుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తుంది సత్తనపల్లి అమరావతి ప్రధాన రహదారి కొద్దిగా వెడల్పుగా ఉండి ప్రజలకు ప్రయాణికులకు కొంత ఊరట కలిగిస్తే గుంటూరు కు వెళ్లే రోడ్డు మాత్రం అలా కాదు ఈ రోడ్డులో ప్రయాణించాలంటే ప్రయాణికులు గుండెల్లో అరచేతులు పెట్టుకునే ప్రయాణించడమే ఎందుకంటే ఇది సింగిల్ రోడ్డు ట్రాఫిక్ ఎక్కువ గుంటూరుకి అస్తమానం ఈ రోడ్డు మీదే పెదకూరపాడు నియోజకవర్గ నుండి వస్తున్న వాహనాలు వెళ్ళవలసి ఉంటుంది ఈ రోడ్డు వెడల్పు పెంచి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూడాలని స్థానిక ఎమ్మెల్యేను కూడా కోరుతున్నామని నియోజకవర్గ ప్రజలు ప్రార్థిస్తున్నారు రోడ్లపై దృష్టి పెట్టిన గౌరవ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ రోడ్డును ఛాలెంజింగ్గా తీసుకుని పొడపాడుశివారు వరకు వెడల్పుగా రోడ్డుని పెంచాలని తద్వారా నియోజకవర్గ ప్రజల్లో చాలెంజింగ్ ఎమ్మెల్యేగా సుస్థిర స్థానం సంపాదించుకోవాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు

# నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు అల్పాహారం పంపిణీ

నమస్తే హైదరాబాద్ : లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో అధ్యక్షులు జిలకర రామస్వామి నేతృత్వంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు చావా వీరభద్రరావు ఆర్థిక సహకారంతో వారి 92వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈరోజు ఉదయం నేరేడుచర్ల మెయిన్ సెంటర్ లో సుమారుగా 300 మందికి అల్పాహారం అందజేయడం జరిగింది. ఈ సేవా కార్యక్రమానికి జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై లైన్స్ క్లబ్ చేపట్టిన అనేక సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. పేదలకు సేవ చేయడం వలన మనిషిగా మన వంతు బాధ్యతను నిర్వర్తించినట్లు అవుతుందని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మధు, సత్యనారాయణ రెడ్డి, క్లబ్ కోశాధికారి షేక్ యూసుఫ్ క్లబ్ సభ్యులు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, లక్ష్మారెడ్డి, చిలకరాజు శ్రీను, మూలగుండ్ల వెంకటరెడ్డి, విశ్వనాథ్, బసవ కోటేశ్వరరావు, కొణతం ఆదిరెడ్డి, బాల



వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా లింగుంట్ల డంపింగ్ యార్డ్





నమస్తే హైదరాబాద్ : పెదకూరపాడు మండలంలోని లింగంగుంట్ల గ్రామంలో డంపింగ్ యార్డ్ అస్తవ్యస్తంగా తయారైంది పంచాయతీ పట్టించుకోకపోవడంతో చెత్త చెదరం అంతా బహిరంగంగానే పడేస్తున్నారు ఒకపక్క మనుషుల్ని చనిపోతే డంపింగ్ యార్డ్ ముందే పాతి పెట్టడం, మరోపక్క చనిపోతే అక్కడే కాల్చి వేయడం కొనసాగిస్తున్నారు డంపింగ్ యార్డ్ దేనికి పనికి రాకుండా మూలన పడి ఉంది అధికారులు సరైన చర్యలు తీసుకోపోవటంతో గృహాలే చెత్త మయంగా తయారైనట్లు కనిపిస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు మంగళవారం మీడియాకు తెలిపారు

# ఈ స్తంభాలుకి మరమ్మత్తులు చేయరా



నమస్తే హైదరాబాద్ : పెదకూరపాడు మండలంలోని లింగంగుంట్ల గ్రామంలో 11 కెవి స్తంభాలు ఇటీవల యాక్సిడెంట్ గురై మూడు విరిగిపోయి నేల మీద పడిపోయినావి అధికారులు ఎవరూ పట్టించుకోవట్లేదని లింగంగుంట్ల ప్రజలు మంగళవారం తెలిపారు వెంటనే స్పందించి మరమ్మత్తులు చేయవలసిందిగా గ్రామస్తులు కోరారు పనికిరాని ప్రభుత్వ సొమ్మును ప్రజలకు పనికొచ్చే విధంగా చేయటమే కదా అధికారులు పని అని పలువురు గ్రామస్తులు తెలిపారు

# రోడ్డుపైకీ దూసుకొస్తున్న హెూర్డింగ్ పట్టించుకోని అధికారులు




నమస్తే హైదరాబాద్ : పెదకూరపాడు మండలంలోని సత్తనపల్లి అమరావతి ప్రధాన రహదారిలో తాళ్లూరు పరస మధ్యలో తాళ్లూరు కరెంట్ ఆఫీస్ మలుపు వద్ద ప్రైవేట్ హాస్పటల్ హెూర్డింగ్ ఒకటి రోడ్డు మీదకి వాలిపోతూ ప్రయాణికుల్ని భయభ్రాంతులకు గురిచేస్తుంది కనీసం నెల రోజుల నుండి ఈ హెూర్డింగ్ ఇలానే రోడ్డుపైకి వాలుతుంది ఇలాంటి హెూర్డింగ్లకు పర్మిషన్ ఇచ్చిన అధికారులు ఎవరూ పట్టించుకోకుండా ఉండటం శోచనీయం వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు

## లోకేష్ భాష్యం ప్రవీణ్ బంధం మరువలేనిది



**నమస్తే హైదరాబాద్ :** పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ పదే పదే మంత్రి లోకేష్ ను కలుస్తూ నియోజకవర్గ అభివృద్ధి గురించి చెబుతూ ఉంటారు ఎక్కువ నిధులు కేటాయించాలని ఎలక్షన్ లో ప్రజలకు ఇచ్చిన హామీలను నేను నిలబెట్టుకోవాలని ఆయన లోకేష్ తో చెబుతూ ఉంటారు లోకేష్ బాబును పలుమార్లు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కలవడం చూసి ప్రజలు లోకేష్ తో భాష్యం ప్రవీణ్ బంధం మరువలేనిదని నియోజకవర్గ ప్రజలు అంటున్నారు ఈ సందర్భంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన సుపరిపాలనలో తొలి అడుగు సభ వద్ద నారా లోకేష్ తో మొన్న కలవక ముందే మరోసారి కలిసి అభివృద్ధిపై మాట్లాడారు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ లోకేష్ సానుకూలంగా స్పందించారని తెలిపారు

## బ్యాటరీ సైకిళ్ల కోసం దివ్యాంగులు దరఖాస్తు చేసుకోవాలి



**నమస్తే హైదరాబాద్ :** చీరాల: నెల్లూరు అలింకో సంస్థ సహకారంతో 80 శాతం వికలత్వం కలిగిన దివ్యాంగులు అందజేస్తున్న త్రీవీలర్స్ మోటారుసైకిళ్ల కోసం చీరాల నియోజకవర్గంలో అర్హత కలిగిన దివ్యంగులు దరఖాస్తు చేసుకోవాలని చీరాల టీడీపీ దివ్యాంగుల విభాగం ప్రతినిధి బొందు గుర్రన్న మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. రెండు చేతులు పని చేస్తూ నడుముక్రింది భాగం పనిచేయని దివ్యాంగులు, సదరం సర్టిఫికెట్, తదిర వివరాలతో కూడిన దరఖాస్తులను అందజేయాలని కోరారు. అదేవిధంగా వినికిడి లోపంతో బాధపడే 60 ఏళ్లు దాటిని వారు కూడా దరఖాస్తు చేసుకోవాలన్నారు. వీరిలో అర్హులైనవారికి ఎమ్మెల్యే మాలకొండయ్య చేతుల మీదగా బ్యాటరీ చార్జింగ్ ట్రై సైకిల్స్ అందజేస్తారని గుర్రన్న తెలిపారు. పూర్తి వివరాలకు 98853 37078 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించాలన్నారు.

## ట్రాక్టర్ కారు ఢీబి రైతు మృతి

**నమస్తే హైదరాబాద్ :** పోకూరీ.మాల్యాద్రి,మండలంలోని పోకూరు హైస్కూల్ సమీపంలో జరిగిన రోడ్డుప్రమాదం లోలింగసముద్రం మండలంలోనిమొగిలిచర్ల ఎస్సీ కాలనీకి చెందిన స్వర్ణ చిన్నయ్య రైతు కందుకూరు వెళుతున్న పొగాకు చెక్కుల ట్రాక్టర్ ను కారువెనుక నుంచి ఢీకొన్నడం తో స్వర్ణ చిన్నయ్య మంగళవారం మృతి చెందారు. కదిరి నుంచి విజయవాడ వెళుతున్న కారు, అందులో ప్రయాణిస్తున్న ముస్లిం కుటుంబానికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసి చేస్తున్నారు.



# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు ఏవో కృష్ణయ్య





**నమస్తే హైదరాబాద్ :** పెదకూరపాడు మండలంలో విత్తనాల డీలర్లు నకిలీ విత్తనాలు అమ్మినట్లు కొన్నట్లు తమ దృష్టికి వస్తే చర్యలు కఠినంగా ఉంటాయని పెదకూరపాడు మండల వ్యవసాయ అధికారి డి. కృష్ణయ్య మంగళవారం హెచ్చరించారు ఈ సందర్భంగా ఆయన మండలంలోని పలు దుకాణాలలో ఆకస్మిక తనిఖీ తన సిబ్బందితో కలిసి నిర్వహించారు విత్తన నిల్వలు, రికార్డులు పరిశీలించారు ప్రతి విత్తన కొనుగోలుకు రైతుకు విధిగా బిల్లు ఇవ్వాలని బిల్లు లో రకం, లాట్, తేది, రైతు సంతకం, డీలర్ సంతకం ఉండేలా డీలరు చూడాలి అని,గరిష్ట చిల్లర ధర మించి అమ్మ రాదని మరియు అనధికారికంగా అనుమతులు లేని ప్రత్తి విత్తనాలు అమ్ముట చట్ట రీత్యా నేరం అట్టి వారి పై చట్ట పర చర్యలు తీసుకుంటామన్నారు డి. కృష్ణయ్య ఏవో శాంతి స్థానంలో బెల్లంకొండ మండలం నుండి పెదకూరపాడు కి చార్జి తీసుకున్నారు ఏవో శాంతి నరసరావుపేట మార్కెట్ యార్డ్ కి బదిలీ అయ్యారు

## మన గ్రామాలను డ్రగ్స్, గంజాయి రహిత గ్రామాలుగా మార్చుకోవాలి

### ఎస్ఐ రవీందర్ నేరేడుచర్ల

**నమస్తే హైదరాబాద్ :**
మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా ఈరోజు నేరేడుచర్ల చౌరస్తా లో ఎస్ఐ రవీందర్ ప్రజలకు డ్రగ్స్ నివారణ పై నేరేడుచర్ల పోలీస్ సిబ్బంది పోలీస్ కళాబృందంతో ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏ ఎస్ ఐ రాములు మాట్లాడుతూ మన పిల్లలు మన యువత డ్రగ్స్ కు దూరంగా ఉండేలా చూడాలని ఎవరైనా ఇలాంటి వాటికి అలవాటు పడితే తక్షణం పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. మన గ్రామాలను డ్రగ్స్ రహిత గ్రామాలుగా మార్చుకోవాలని కోరారు. డ్రగ్స్ వినియోగించడం వల్ల యువత నిర్వీర్యం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్,




మహిళా హెడ్ కానిస్టేబుల్ కళా బృందం ఇన్చార్జ్ యల్లయ్య సభ్యులు గోపయ్య, కృష్ణ, ఈశ్వరాచారి, గురు లింగం పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల బలోపేతానికి దాతల సహకారం అభినందనీయం

### ఆర్డీవో సూర్యనారాయణ



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండలం కాపుగల్లు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024-2025 విద్యా సంవత్సరం 10వ తరగతి వార్షిక ఫలితాలలో ఉత్తమ ప్రతిభ చాటిన నలుగురు విద్యార్థులకు కాపుగల్లు గ్రామానికి చెందిన మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు గారు తన తల్లిదండ్రులు సుబ్బారావు, లక్ష్మమ్మ ల జ్ఞాపకార్థం నగదు బహుమతుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ పాల్గొని వారి చేతుల మీదుగా నగదు బహుమతిని విద్యార్థులకు అందిస్తూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వ బడుల బలోపేతానికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని, దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆర్డీవో సూర్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తువరపు పాండురంగారావు, జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా రైతు భరోసా సంబరాలు

**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండలం అల్వాలపురం రైతు వేదిక నందు తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు క్యాబినెట్ మంత్రులు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది రోజులలో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు విడుదల చేసి ఇప్పటికి 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు అందించిన సందర్భంగా రైతులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు మరియు కోదాడ సహకార సంఘం చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ బుడిగం నరేష్ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరావు ఏవో రజిని మరియు ఏఈఓ నాగేశ్వరరావు అదేవిధంగా కోదాడ మార్కెట్ డైరెక్టర్లు మల్లు నాగిరెడ్డి , బొల్లు ప్రసాద్, రైతులు, వివిధ హోదాలలో ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## వార్డు, సచివాలయ ఉద్యోగులకు గుడ్ న్యూస్

**నమస్తే హైదరాబాద్ :** టి.నాగ బ్రహ్మం,వార్డు సచివాలయ ఉద్యోగులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. బదిలీపై సొంత మండలానికి వెళ్లకూడదనే నిబంధన నుంచి మినహాయింపు ఇచ్చింది. ఉద్యోగులు సొంత వార్డులో కాకుండా ఆ పట్టణంలోనే ఇతర వార్డులు, ఉమ్మడి జిల్లాలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు బదిలీపై వెళ్లేందుకు అర్హులని తెలిపింది. అటు తమకూ ఇదే తరహా అవకాశం ఇవ్వాలని, ఒకే శాఖలోని ఉద్యోగులకురెండు రకాల నిబంధనలు సరికాదని గ్రామ సచివాలయ ఉద్యోగులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



# మత్స్యకారుల ఆందోళన విజయవంతం

-బాపట్లలో మత్స్యకారుల ధర్నా మానవహారం ర్యాలీ
-ప్రజా సంఘాలు, మత్స్యకారులతో చర్చించిన కలెక్టర్
-అధికారులు అలసత్వంపై ఆగ్రహం
-సమగ్ర విచారణకు ఆదేశం
-మత్స్యకారుల ఆందోళన తాత్కాలిక వివరణ








**నమస్తే హైదరాబాద్ :** బాపట్ల: సముద్ర తీరం భూ కబ్జాలపై, అక్రమ రియల్ ఎస్టేట్ వెంచర్స్ పై, అక్రమ అసైన్డ్ భూముల పంపిణీ పై సమగ్రంగా దర్యాప్తు చేసి మత్స్యకారులకు వేటకు ఇబ్బందులు లేకుండా సముద్ర ముఖ ద్వారంను తాత్కాలికంగా పునరుద్ధరణ చర్యలు తక్షణ ఈమే చేపడతామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ప్రకటించారు. మత్స్యకారులపై నమోదైన కేసులను ఎత్తివేస్తామని, అక్రమాలకు పాల్పడిన ప్రైవేట్ వ్యక్తులపై చేస్తామని, విచారణ అనంతరం నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై కఠిన చర్యలు చేపడతామని, కోస్టల్ జోన్ మేనేజ్మెంట్ జిల్లాస్థాయి కమిటీలోని వివిధ శాఖల అధికారులను నెల రోజుల లోపల సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వవలసిందిగా ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ మీడియా ముందు ప్రకటించారు.

మత్స్యకారులు ప్రజాసంఘాలతో కలెక్టర్ చర్చలు సఫలం

మంగళవారం ఉదయం మత్స్యకారులు ప్రజాసంఘాల ప్రతినిధులతో సుదీర్ఘంగా రెండు గంటలపాటు కలెక్టర్ జరిపారు.

చర్చల సందర్భంగా మత్స్యకారులు ప్రజా సంఘాలు పలు అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది.

ఈపురుపాలెం స్ట్రైట్ కట్ సి మౌత్, షెల్టర్ బెడ్స్ విధ్వంసం, సముద్ర తీరం కబ్జా, మత్స్యకారులపై రియల్ ఎస్టేట్ వ్యాపారుల వేధింపులు విషయమై మత్స్యకారులు కలెక్టర్ కు విన్నవించారు. మత్స్యకారులు వినతి పత్రం లో పేర్కొన్న 10 అంశాలను పరిశీలించిన కలెక్టర్ సానుకూలంగా స్పందించి వరుస క్రమంలో అన్ని అంశాలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో మత్యకారులు తమ ఆందోళనను తాత్కాలికంగా నిర్మిస్తున్నట్లు ప్రకటించారు.

చర్చల సందర్భంగా కలెక్టర్ తో పాటు జిల్లా ఎస్పీ తుషార్ డూడి , బాపట్ల డిఎస్పి రామాంజనేయులు, చికిరాల రూరల్ సిఐ శేషగిరిరావు, ఈపురుపాలెం ఎస్సై ఎ.చంద్రశేఖర్ వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాపట్ల పట్టణంలో ర్యాలీ, ధర్నా, మానవహారం

పది గ్రామాల మధ్య కారులు జిల్లా కలెక్టర్ ను కలిసే ముందు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టిన రెండు వందలమంది పైగా మత్స్యకారులు పాత బస్టాండు సెంటర్లో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ర్యాలీగా వెళుతూ ఆర్టీసీ బస్టాండ్ జంక్షన్ లో మానవహారం నిర్వహించారు. శ్రీ భ్రమరా ఇన్ఫ్రా ఎండి గల్లా రామచంద్రరావు, రిసార్ట్ యజమాని బుర్ల వెంకటరావును అరెస్టు చేయాలని, మత్స్యకారులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని, సముద్రం మా జన్మ హక్కు అని, సి మౌత్, షెల్టర్ బెడ్స్ పునరుద్ధరించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కలెక్టర్ కార్యాలయం వరకు మత్స్యకారులు ర్యాలీ నిర్వహించారు.

సోమవారం రాత్రి నుండి స్థానిక ప్రజాప్రతినిధుల ఒత్తిడి మేరకు పోలీసులు మత్స్యకార గ్రామ పెద్దలపై పెద్ద ఎత్తున ఒత్తిడి చేస్తూ ఆందోళన విరమించాలని, 20 మంది ప్రతినిధులు మాత్రమే కలెక్టర్ కార్యాలయానికి వెళ్లాలంటూ అప్రకటిత నిర్బంధం అమలు చేసినప్పటికీ, వందలాదిమంది మత్స్యకారులు, మహిళలను బాపట్లకు రానీయకుండా పోలీసులు అడ్డుకోవడం పై ప్రజా సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్ తో చర్చలు జరిపిన వారిలో హైకోర్టు న్యాయవాది, ఆంధ్రప్రదేశ్ ఫిషర్మెన్ జేఏసీ చైర్మన్ సైకం రాజశేఖర్, జర్నలిస్ట్ ఎన్. నాగార్జున రెడ్డి, చీరాల నియోజకవర్గ అభివృద్ధి సాధన సమితి ప్రతినిధి శీలం రవికుమార్, సిపిఎం నాయకులు ఎన్. బాబురావు , కొండయ్య, కృష్ణమోహన్, కోలాట శ్రీనివాసరావు, శరత్, బీసీ ఫెడరేషన్ ఊటుకూరి వెంకటేశ్వర్లు, ఆలిడియా బిఎస్పి కోఆర్డినేటర్ బి.పరంజ్యోతి, కోటేశ్వరరావు, బిఎస్పి గుదె రాజారావు, జై భీమ్రావు భారత్ పార్టీ పర్రె కోటయ్య, మత్స్యకార గ్రామ పెద్దలు ఎర్రి పిల్లి రమణ, పిక్కి శామ్యూల్, చొక్కా రాంబాబు, పిక్కి దేవుడు, పిక్కి సంతోష్, కాటం గారి జీవరాజు, సున్నపు పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఊరు వాడ రైతు భరోసా సంబరాలు

## మోతె మండలంలో రైతు భరోసా సంబరాల్లో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు



**నమస్తే హైదరాబాద్ :** రాష్ట్ర వ్యాప్తంగా 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేసి ఇప్పటివరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన రేవంత్ సర్కార్ కు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ రోజు తెలంగాణ వ్యాప్తంగా రైతు భరోసా సంబరాలు జరుపుకుంటున్న సందర్భంగా సూర్యాపేట జిల్లా మోతె మండల కేంద్రం లో నిర్వహించిన రైతు భరోసా సంబరాల్లో పాల్గొన్న మోతె మండల యూత్ అధ్యక్షులు వెలుగు వీరన్న , సీనియర్ కాంగ్రెస్ నాయకులు సామ వెంకట్ రెడ్డి, బొడ్డు నర్సయ్య, ఇటికల సతీష్, చల్ల యల్లయ్య, గిరిబాబు పాల్గొని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి మరియు ఉత్తమ్ పద్మావతి రెడ్డి గారి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేసినారు.

# వితన శుద్ది చేసుకోవాలి...



**నమస్తే హైదరాబాద్ :** మాల్యాద్రి,మండలంలోని చుండి అయ్యావారిపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం జరిగి%శీ%ది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శేషారెడ్డి మాట్లాడుతూ వివిధ పంటలలో విత్తన శుద్ధి చేసుకోవడం వలన కలిగే ఉపయోగాల గురించి తెలియ జేశారు .కంది, మినుము వరి పంటలలో ఒక కేజీ విత్తనానికి 10 గ్రాముల సూడోమోనాస్. మినుముకు ఒక కేజీ విత్తనానికి 10 గ్రాముల ట్రైకోడెర్మా విరిడి. విత్తన శుద్ధి చేసినట్లయితే పంటకు వచ్చే తెగుళ్లను నివారించవచ్చు అని తెలిపా రు. పచ్చి రొట్టె విత్తనాలు జనుము. జీలుగా . పిల్లి పెసరా భూమిలో వేసి దున్నుకున్నట్లయితే భూమిలో సేంద్రీయ కర్బన శాతం పెంచుకోవచ్చని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు సహాయకులు . రవీంద్ర , శ్రీకాంత్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

# మోతె మండలం సిరికొండ గ్రామంలో రైతుల సంబరాలు.

**రాష్ట్ర అభివృద్ధి ప్రధాతలకు పాలాభిషేకం.**
**కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రైతు భరోసా విజయోత్సవాలు.**





**నమస్తే హైదరాబాద్ :** రాష్ట్ర వ్యాప్తంగా 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేసి ఇప్పటివరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ రోజు మోతె మండలం సిరికొండ గ్రామంలో రైతు భరోసా సంబరాలు జరుపుకుంటున్న సందర్భంగా సిరికొండ గ్రమంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు భరోసా సంబరాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారు, రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి గారి చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి రైతుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం కి కృతజ్ఞతలు తెలియజేసినారు.

ఇట్టి కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# పీఏసీ మీటింగ్‌లో సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు.. ఏమన్నారంటే.?

తెలంగాణ కాంగ్రెస్ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ సమావేశం హాట్‌గా జరిగింది. మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ తమ సామాజికవర్గమంతా అసంతృప్తిగా ఉ ందన్నారు. తెలంగాణలో యాదవులకు కీలక పదవులు ఇవ్వలేదన్నారాయన. సిటీలో యాదవుల సంఖ్య ఎక్కువగా ఉన్నందున తమకు తగిన ప్రాతినిథ్యం కల్పించాలన్నారు. తన పాత్ర కీలకంగా ఉందన్నారు. ఇండైరెక్ట్‌గా తనకు పదవి ఇవ్వాలని కోరారు అంజన్ కుమార్ యాదవ్. సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి రేవంత్‌ను పొగుడుతూనే సున్నితంగా ప్రశ్నించారు. సీఎం రేవంత్ అదృష్టవంతుడన్నారు. ఆయన టైమ్ బావుందన్నారు. అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచినా పీఏసీలో రేవంత్‌ను ఎవరూ ఎదురు ప్రశ్నించలేదన్నారు. నేతలను బాగా సమన్వయం చేశారంటూ కితాబిచ్చారు. కేసీఆర్ పదేళ్ల పాలనకంటే రేవంత్ ఏడాదిన్నర పాలన బావుందన్నారు. ఇప్పుడు సీఎం రేవంత్ ఖుషీగా ఉన్నారని.. కాంగ్రెస్ కార్యకర్తలను కూడా ఖుషీ చేయాలని సూచించారు జగ్గారెడ్డి. పదేళ్లు జేబులు ఖాళీ చేసుకున్న కార్యకర్తలకు ఆర్థికంగా తోడ్పాటు అందించాలన్నారు జగ్గారెడ్డి. కార్యకర్తలు ఖుషీగా ఉంటేనే పథకాలు ప్రజల్లోకి చేరుతాయన్నారు.



# సినిమా



## గుండు కొట్టించుకుని న్యూ లుక్ లో హీరో అజిత్.

ఓవైపు సినిమాలు.. మరోవైపు కారు రేసులతో బిజి బిజీగా గడుపుతున్నారు తమిళ స్టార్ హీరో అజిత్ కుమార్ . ఈ ఏడాది అతను నటించిన రెండు సినిమాలు విడుదలయ్యాయి. విదాయుమిర్చి యావరేజ్ గా ఆడినా గుడ్ బ్యాడ్ అగ్లీ మాత్రం సూపర్ హిట్ గా నిలిచింది. అలాగే ఈ మధ్యలోనే వివిధ దేశాల్లో జరిగిన కార్ రేసింగ్ పోటీల్లోనూ పాల్గొని సత్తా చాటాడు అజిత్. వీటికి తోడు ఇటీవలే కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రదానం చేసిన పద్మ భూషణ్ అవార్డును అందుకున్నాడీ హీరో. కాగా అజిత్ తన తర్వాతి సినిమా గురించి ఎలాంటి అధికారిక అప్ డేట్ రాలేదు. సినిమాల నుంచి కాస్త విరామం దొరకడంతో మళ్లీ కార్ రేసింగ్‌లో బిజీ అయిపోయాడు అజిత్. ప్రస్తుతం బెల్జియంలో తన జీటీ4 యూరోపియన్ సిరీస్ కోసం తలా రెడీ అవుతున్నాడు. ఈ వీకెండ్‌లో ఈ ప్రతిష్ఠాత్మక కార్ రేసింగ్ జరగనుంది. అయితే అజిత్ కుమార్ లేటెస్ట్ ఫొటోలు, వీడియోలు నెట్టింట తెగ వైరలవుతున్నాయి. ఇందులో రేసింగ్ ట్రాక్‌పై సైకిల్ తొక్కుతూ కనిపించాడీ సీనియర్ హీరో. అయితే ఇందులో అజిత్ కుమార్ గుండు చేయించుకుని కొత్త లుక్‌తో దర్శనమిచ్చాడు. అజిత్ ?కుమార్ న్యూ లుక్ ను చూసి అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. ఈ లుక్‌లో అజిత్ మరింత స్టైలిష్‌గా కనిపించడంతో అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా తనకు గుడ్ బ్యాడ్ అగ్లీ వంటి బ్లాక్ బస్టర్ ను ఇచ్చిన అధిక్ రవిచంద్రన్ తోనే అజిత్ తన తర్వాతి సినిమా చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమా కోసమే అజిత్ ఇలా న్యూ లుక్ లోకి మారిపోయాడని ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు. ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నారని తెలుస్తోంది. అయితే ఈ ప్రాజెక్ట్‌పై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



## స్ట్రాబెర్రీలోని ఆరోగ్య రహస్యం తెలిస్తే.. అస్సలు వదిలిపెట్టరు, రోజూ తింటారు.



స్ట్రాబెర్రీ..ఎరుపు రంగులో ఎంతో అదంగా కనిపించే ఈ పండు కేవలం రుచికరంగా ఉండటం మాత్రమే కాదు.. ఎంతో ఆరోగ్యకరమైనది అంటున్నారు పోషకాహార నిపుణులు. స్ట్రాబెర్రీలు ఎక్కువగా చల్లని ప్రాంతాల్లో పండిస్తారు. మన దేశంలో దీనిని ప్రధానంగా హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్మూ కాశ్మీర్, మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాలలో సాగు చేస్తున్నారు. స్ట్రాబెర్రీలలో విటమిన్ సి, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మొత్తం ఆరోగ్యానికి మేలు చేస్తాయి.స్ట్రాబెర్రీలలో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. మలబద్ధకం నుండి ఉపశమనం పొందడంలో సహాయపడతాయి. ఇది కడుపుని తేలికగా ఉంచుతుంది. జీర్ణక్రియను సరిగ్గా చేస్తుంది. స్ట్రాబెర్రీలలో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఇది ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచుతుంది. అతిగా తినకుండా నిరోధిస్తుంది.స్ట్రాబెర్రీలలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి, ఎలాజిక్ ఆమ్లం చర్మ కణాలను ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి. ఇది ముడతలను తగ్గించడంలో, మచ్చలను తగ్గించి చర్మాన్ని కాంతివంతం చేయడంలో, చర్మ ఛాయను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఈ పండ్లలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది వ్యాధులతో పోరాడే శరీర సామర్థ్యాన్ని పెంచడంలో సహాయపడుతుంది. ఇది జలుబు, దగ్గు, ఇతర కాలానుగుణ వ్యాధుల నుండి రక్షించడంలో సహాయపడుతుంది.స్ట్రాబెర్రీలలో మంచి మొత్తంలో పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుతాయి. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఇది రక్తపోటును నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. ఇందులో ఉండే విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు కళ్ళను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. ఇది కంటిశుక్లం, ఇతర కంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.ఇది తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది మధుమేహ రోగులకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన పండు. స్ట్రాబెర్రీలలో ఎలాజిక్ ఆమ్లం, ఇతర యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరంలో క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడంలో సహాయపడతాయి. ఇది శరీరాన్ని నిర్విషీకరణ చేస్తుంది. వ్యాధుల నుండి రక్షిస్తుంది.

## హార్లే డేవిడ్సన్ లవర్స్‌కు శుభవార్త.. అదిరే ఫీచర్స్‌తో నయా బైక్ రిలీజ్



మోటారు సైకిళ్లను ఇష్టపడే వారందరికీ హార్లే డేవిడ్సన్ బైక్ లు సుపరిచితమే. సాధారణ బైక్ లతో పోల్చితే వీటి ధర కొంచెం ఎక్కువగా ఉంటుంది. దీంతో చాలామంది రైడర్లు తమ జీవితంలో ఒక్కసారైనా వాటిని నడపాలని కోరుకుంటారు. డిజైన్, లుక్, సామర్థ్యం, నాణ్యత పరంగా హార్లే డేవిడ్సన్ బైక్ లు ఎప్పుడూ ముందు స్థానంలో ఉంటాయి. వీటిపై కూర్చుని డ్రైవింగ్ చేస్తుంటే ఒకరకమైన రాజసం కనిపిస్తుంది. ప్రస్తుతం ఈ కంపెనీ తన 2025 మోడళ్లను అధికారికంగా విడుదల చేసింది. దేశ వ్యాప్తంగా ఉన్న షోరూమ్ లలో ప్రీ బుకింగ్ లు కూడా మొదలయ్యాయి.ప్రముఖ టూ వీలర్ కంపెనీ హీరో మోటాకార్ప్ తో హార్లే డేవిడ్సన్ కు భాగస్వామ్యం కొనసాగుతోంది. ప్రస్తుతం మన దేశంలో విడుదల చేయనున్న వాహనాలపై మార్కెట్ లో ఆసక్తి నెలకొంది. వీటిలో ఎంట్రీ లెవల్ అయిన ఎక్స్ 440 ధరను రూ.2.39 లక్షలుగా నిర్ధారణ చేశారు. ఇక 2025 మోడళ్లలకు సంబంధించి నైట్ స్టర్ రూ.13.51 లక్షలు, నైట్ స్టర్ స్పెషన్ రూ.14.29 లక్షలు, స్పోర్ట్ స్టర్ ఎస్ రూ.16.70 లక్షలు పలుకుతున్నాయి. హెరిటేజ్ క్లాసిక్ రూ.23.85 లక్షలు, ఫ్యాట్ బోయ్ రూ.25.90 లక్షలు, పాన్ అమెరికా స్పెషల్ రూ.25.10 లక్షలు, బ్రేక్ అవుట్ రూ.37.19 లక్షలుగా ప్రకటించారు. ఇక సీవీవో మోడల్స్ లోని స్ట్రీట్ గ్లైడ్, రోడ్ గ్లైడ్ లను త్వరలోనే ప్రారంభించనున్నారు. వాటి ధరలు కూడా వెల్లడించాల్సి ఉంది.హార్లే డేవిడ్సన్ తన కొత్త లైనప్ మోడళ్లను అనేక అనేక ప్రత్యేకతలతో తీసుకువచ్చింది. ముఖ్యంగా డిజైన్ ను చ్ఛాలా ఆకర్షణీయంగా రూపొందించింది. పాత లైనప్ కు కొన్ని మార్పులు చేసి ఆధునాతనంగా మార్పులు చేసింది. ఇంజిన్, లుక్, టెక్నాలజీలపై శ్రద్ధ చూపింది. రైడర్లకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు, డ్రైవింగ్ సులభం చేసేందుకు కొత్త టెక్ ఫీచర్లను తీసుకువచ్చింది. ఈ కొత్త బైక్ లపై మార్కెట్ లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆ తరహా మోడళ్లకు మన దేశంలో ఆదరణ పెరుగుతున్న నేపథ్యంలో హార్లే డేవిడ్సస్ మార్కెట్ లో ఇతర వాహనాలకు మంచి పోటీ ఇస్తుందని భావిస్తున్నారు.

## భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో అత్యంత చెత్త రోజు.. తొలిసారి ఇలా..




భారత్‌తో జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్‌లో, బెన్ డకెట్, జాక్ క్రౌలీ ఓపెనింగ్‌లలో అనేక రికార్డులు సృష్టించారు. ఈ ఇద్దరు ఆటగాళ్ళు భారత బౌలర్లను చాలా ఇబ్బంది పెట్టారు. మొదటి టెస్ట్ మ్యాచ్ రెండవ ఇన్నింగ్స్‌లో మొదటి వికెట్‌కు 188 పరుగుల విలువైన భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఇది టీమ్ ఇండియాతో జరిగిన టెస్ట్ క్రికెట్‌లో నాల్గవ ఇన్నింగ్స్‌లో అతిపెద్ద ఓపెనింగ్ భాగస్వామ్యంగా నమోదైంది. ఇంతకు ముందు ఈ రికార్డు వెస్టిండీస్ దిగ్గజాలు అలాన్ రే, జెఫ్రీ స్టోల్‌మేయర్ పేరిట ఉంది. ఈ ఇద్దరు ఆటగాళ్ళు 1953లో భారత్‌తో జరిగిన నాల్గవ ఇన్నింగ్స్‌లో మొదటి వికెట్‌కు 142లి పరుగులు జోడించారు.

బెన్ డకెట్, జాక్ క్రౌలీ రికార్డుల వర్షం..ఇది కాకుండా, ఈ ఇద్దరు ఆటగాళ్ళు 2022 నుంచి టెస్ట్‌లలో అత్యధిక సెంచరీ ఓపెనింగ్ భాగస్వామ్యాలు చేశారు. ఈ ఘనతను నాలుగు సార్లు సాధించారు. ఈ జాబితాలో రెండవ స్థానంలో నాలుగు జోడీలు ఉన్నాయి. పాకిస్తాన్‌కు చెందిన అబ్దుల్లా షఫీక్, ఇమామ్ ఉల్ హక్, న్యూజిలాండ్‌కు చెందిన డెవాన్ కాన్వే, టామ్ లాథమ్, భారతదేశం నుంచి యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ, ఆస్ట్రేలియాకు చెందిన ఉస్మాన్ ఖవాజా, డేవిడ్ వార్నర్ ఈ లిస్ట్‌లో ఉన్నారు. వీరందరూ 2022 నుంచి టెస్ట్‌లలో మూడుసార్లు సెంచరీ ఓపెనింగ్ భాగస్వామ్యాలు చేశారు. ఇది కాకుండా, 2000 తర్వాత ఇది ఉత్తమ ఓపెనింగ్ భాగస్వామ్యంగా నిలిచింది. ఈ ఇద్దరు ఆటగాళ్ళు అద్భుతంగా బ్యాటింగ్ చేయడం ద్వారా ఇంగ్లండ్‌ను బలమైన స్థితిలో ఉంచారు. ఈ మ్యాచ్ లీడ్స్‌లో జరుగుతోంది.

బెన్ డకెట్ మరో ఘనత సాధించాడు. ఈ ఇంగ్లీష్ ఆటగాడు డిసెంబర్ 2022 నుంచి 18 సార్లు 50 కంటే ఎక్కువ పరుగులు చేశాడు. అంతర్జాతీయ టెస్ట్ క్రికెట్‌లో ఓపెనర్‌గా అతను అత్యధికంగా 50ం పరుగులు చేశాడు. ఇది మాత్రమే కాదు, బెన్ డకెట్, జాక్ క్రౌలీ భారత్‌పై ఆరుసార్లు 50ం కంటే ఎక్కువ పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు.

సెంచరీని పూర్తి చేసిన బెన్ డకెట్.. నాల్గవ ఇన్నింగ్స్‌లో, జాక్ క్రౌలీ బలంగా బ్యాటింగ్ చేసి 65 పరుగులు చేశాడు. అతను తన ఇన్నింగ్స్‌లో 7 అవకాశాలను సాధించాడు. జాక్ క్రౌలీ కాకుండా, బెన్ డకెట్ తన సెంచరీని పూర్తి చేసుకున్నాడు. మొదటి టెస్ట్ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో ఓపెనర్ 62 పరుగులు చేశాడు. మొదటి టెస్ట్ గెలవాలంటే ఇంగ్లాండ్ 371 పరుగులు చేయాలి. జాక్ క్రౌలీ, బెన్ డకెట్ ఆతిథ్య జట్టుకు బలమైన ఆరంభాన్ని ఇచ్చారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..